క్లుప్తంగా

వీధి కుక్కలకు వైద్యసేవలు



కారెంపూడి: స్థానిక వీరుల గుడి ఆవరణలో వివిధ రకాల చర్మవ్యాధులు సోకి బాధ పడుతున్న కుక్కలకు మండల పశువైద్య శాఖ సిబ్బంది శనివారం వైద్య సేవలందించారు. పర్యావరణవేత్త కొమెర అంకారావు ద్వారా సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే స్పందించి వాహనంతో వెళ్లి అక్కడున్న కుక్కలకు చికిత్స అందించారు. ఈ వ్యాధులు ముదిరితే పిచ్చికుక్కలుగా మారుతాయని అవి కరిస్తే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని పశు వైద్య సిబ్బంది బ్రహ్మం, సన్ని, రాంబాబులు తెలిపారు. మూగ జీవాలకు ఎలాంటి వ్యాధులున్నా సమాచారం అందిస్తే వచ్చి వెంటనే వైద్య సేవలందిస్తామన్నారు.

ఏఐకేఎంఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి



గురజాల: ఈనెల 5వ తేదీన అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యు.గనిరాజు తెలిపారు. గురజాలలో శనివారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో జిల్లా స్థాయి నాయకులు అందరూ హాజరుఅవుతారన్నారు. వి.భీమ శంకరం, జి.శ్రీను, టి.ప్రకాశ్, ఎన్వీ కృష్ణ, శీలం ఏసమ్మ, రెడ్డి శ్రీను, ఎస్.పోతురాజు తదితరులున్నారు.

'వాసవి' ఇంటర్నేషనల్ అడిషినల్ ట్రెజరర్‌గా జూలకంటి



పిడుగురాళ్ల: సికింద్రాబాద్‌లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కమిటీలో తనను ఇంటర్నేషనల్ అడిషినల్ ట్రెజరర్‌గా ఎన్నుకున్నట్లు పిడుగురాళ్ల పట్టణానికి చెందిన జూలకంటి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఇరుకుల రామకృష్ణతోపాటు ఇతర కార్యవర్గం పదవీ బాధ్యతలను చేపట్టారని తెలిపారు.

మహిళల ఆరోగ్య సంరక్షణపై అవగాహన



మాచర్ల: బాలికలు చిన్ననాటి నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన అవసరముందని వైద్యులు కె.విజయకుమారి, మారేపల్లి భవ్యశ్రీలు అన్నారు. శనివారం జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో మాచర్ల రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి అధ్యక్షతన మహిళల ఆరోగ్య సంరక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో వైద్యులు విజయ, భవ్యశ్రీలు పాల్గొని మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సదస్సులో పాల్గొన్న డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విద్యలో ప్రతిభ చాటాలన్నారు. క్లబ్ అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి, కార్యదర్శి నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, రాధ, కేసీపీ వాసు, రోటరీ సభ్యులు పఠాన్ నాగూర్‌వలి, ఆలేటి కోటేశ్వరరావు, మస్తాన్ వలి, సాంబశివరావు, సత్య ప్రసాద్, మాణిక్యాల బాబు, ప్రోగ్రాం కన్వీనర్ మారేపల్లి లక్ష్మీనారాయణ, పాఠశాల హెచ్‌ఎం సకీనా బేగం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

12న సినీ పాటల పోటీలు

మాచర్ల: లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ, లయన్స్ జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎం.కమలాసనరావు ఆధ్వర్యంలో ఈ నెల 12న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వైద్యులు కమలాసనరావు, కౌమది కిరణ్, వినితా కార్తికేయలు శనివారం తెలిపారు. మాచర్ల పట్టణంలోని 22వ తెలుగు రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. మానుకొండ కళ్యాణ మండపంలో సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6గంటల నుంచి నిర్వహించటం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పర్యవేక్షకులుగా డాక్టర్ వై.రామచంద్రారెడ్డి, కొమెర నాగేశ్వరరావు, పీవీ నర్సరాజు, చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి సాయి మార్కొండారెడ్డిలు వ్యవహరించనున్నారన్నారు. ఎంట్రీ ఫీజు లేదని, అందరికీ ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9441065681 నెంబరులో సంప్రదించాలన్నారు.

నిల్వకే ప్రాధాన్యం..!

- వరికి గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వం
- నష్టానికి అమ్ముకోలేక.. ధాన్యం నిల్వ చేస్తున్న రైతన్నలు
- గిట్టుబాటు ధర వచ్చేవరకు వేచి చూసే ఆలోచన



నిల్వ చేయడానికి ధాన్యం ఆరబెడుతున్న రైతు

కారెంపూడి: ప్రస్తుతం ధాన్యం ధర గ్రామాల్లో రూ.1,400లోపే నడుస్తోంది. దీంతో ఆ ధర గిట్టుబాటు కాక మరింత ధర వచ్చేవరకు రైతులు ధాన్యం నిల్వ చేసుకోడానికి సన్నాహాలు చేస్తున్నారు. ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకుని నిల్వ గదులకు తరలిస్తున్నారు. ధర వచ్చినప్పుడు అమ్ముకోవాలని ఆలోచన చేస్తున్నారు. ఆ దిశగా చైతన్యవంతులైన రైతులు అడుగులు వేస్తున్నారు. కారెంపూడి మండలంలో 16 వేల ఎకరాలలో ఖరీఫ్‌లో వరి సాగైంది. సగటు దిగుబడి ఎకరాకు 35 బస్తాలు వచ్చాయి. ఈ లెక్కన 48 లక్షల బస్తాల దిగుబడి వచ్చింది. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా 150 క్వింటాళ్లు మాత్రమే కొనుగోళ్లు జరిగాయి. మిగతావన్నీ ప్రైవేటు వ్యాపారులే కొన్నట్టు లెక్క. బాగా నాణ్యత గల ధాన్యం కోసిన వెంటనే రూ.1400కు కొన్నారు. నాణ్యత తక్కువగా ఉంటే దాని కంటే తక్కువ రేటుకే ఎరువులు, పురుగుమందుల కొట్ల వాళ్లు అప్పుల కింద కొన్నారు.

నిల్వకే మొగ్గు..

వాస్తవంగా మిల్లులో 75 కిలోల బస్తాకు బియ్యం 54 నుంచి 56 కిలోలు వస్తాయి. ప్రస్తుతం 50 కిలోల బియ్యం ధర సుమారు రూ. 3 వేల దాకా నడుస్తోంది. ఈ లెక్కన రైతు ధాన్యానికి ఎంత ధర రావాలో కూడా స్పష్టం అవుతుంది. పంట పండించిన రైతుకు 80 శాతం ప్రతిఫలం దక్కాలి. అలాగే 20 శాతం వ్యాపారులు మిల్లర్లకు దక్కాలనేది వ్యవస్థ సక్రమంగా నడుస్తుందనడానికి ప్రామాణికం. కానీ రైతుకు సగం కూడా లభ్యం కాని పరిస్థితి. ప్రస్తుతం రైతు ఆలోచనా ధోరణి కూడా మారుతోంది. వాస్తవానికి కోతకోయగానే వెంటనే అందరూ అమ్మేయాలనే ఆలోచనల వల్ల ధాన్యం రేటు మందగించడానికి ప్రధాన కారణంగా కన్పిస్తోంది. మళ్లీ ఆరు నెలలు దాటగానే ధాన్యం ధరలకు రెక్కలు వస్తున్న పరిస్థితి ప్రతి ఏటా చూస్తున్నాం. ఇంట్లో ధాన్యం నిల్వలుంటే వాటిని అవసరం వచ్చినప్పుడు అమ్ముకోవచ్చనే ఆలోచనతో రైతులు నిల్వ చేసేందుకే మొగ్గు చేపుతున్నారు.

నిల్వ చేసుకుంటేనే లాభదాయకం



ఎరువు కట్ట రేటు కూడా ధాన్యం బస్తాకు రావడం లేదు. ఇంకా రూ.1400కు మాత్రమే అడుగుతున్నారు. అందుకే బాగా ఆరబెట్టి గదిలో నిల్వ చేయాలని నిర్ణయించుకున్నాను. నాలుగెకరాలు వేస్తే 160 బస్తాల దాకా దిగుబడి వచ్చింది. పెట్టుబడి ఎకరాకు రూ.35 వేలు అయింది. ఈ ధరకు అమ్మితే మిగులు ఉండదు. అందుకే నిల్వ చేసి ధర వచ్చినప్పుడు అమ్ముకుంటాను. గతంలో ఇలా చేస్తే డబుల్ రేటు వచ్చింది. గిట్టుబాటు అయి లాభం వచ్చింది. గ్రామానికో గిడ్డంగి సౌకర్యం కల్పిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారు.

– ఒగూరి శంకర్, రైతు, ఒప్పిచర్ల

ధర పెరిగే వరకు నిల్వ చేస్తా..



నేను ఆరు ఎకరాలలో వరి వేశాను. 230 బస్తాల దాకా అయ్యాయి. తక్కువ రేటుకు అమ్మదలుచుకోలేదు. అందుకే ఆరబెట్టి నిల్వ చేయదలుచుకున్నాను. పెట్టుబడులు పెరిగాయి. బస్తా రూ.1400కు అమ్మితే కష్టానికి ప్రతిఫలం పెద్దగా దక్కదు. అందుకే బస్తా రేటు కాస్తంత పెరిగేదాక నిల్వ చేస్తా. నిల్వ వల్ల బస్తాకు పది కిలోల తరుగు వస్తుంది. అయినా ఏం కాదు, రైతుకు నిల్వ చేసుకునే అవకాశం ఉంటే నిల్వ చేసుకోవడమే మంచిది. నిల్వ సౌకర్యాలను మెరుగు పర్చాలి.

– మాదల శివ, రైతు, ఒప్పిచర్ల

నిరాహార దీక్షను విజయవంతం చేయండి

రాష్ట్ర గిరిజన హక్కుల పోరాట సమితి నాయకుడు సైదానాయక్



విజయపురిసౌత్: రాష్ట్రంలో గిరిజనులు తమ హక్కులు సాధించుకునేందుకు ఈ నెల 6వ తేదీన మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్‌లో చేపట్టే ఒక్క రోజు నిరాహారదీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన హక్కుల పోరాట సమితి నాయకుడు ధానావత్ సైదానాయక్ కోరారు. శుక్రవారం పెద్ద అనుపు చెంచుకాలనీలో విలేకరులతో మాట్లాడారు. సైదానాయక్ మాట్లాడుతూ ఏపీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినా గిరిజనులకు రాజకీయ రంగంలో సరైన ప్రాధాన్యత లేదన్నారు. సుగాలీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీటీడీ దేవస్థానంలో సుగాలీలకు ప్రత్యేకస్థానం కేటాయించాలన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం

దుర్గి: మండలంలోని ఆత్మకూరు గ్రామంలోని కాశినాయన వృద్ధాశ్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు గురజాల అప్పారావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించినట్లు తెలిపారు. పలువురికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభం



ఎస్‌కేబీఆర్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జేబీఆర్

గురజాల: విద్యార్థులు పరీక్షల కాలంలో సమయం వృథా చేసుకోకుండా బాగా చదువుకుని మంచి ఉత్తీర్ణత సాధించాలని తహసీల్దార్ కె.నగేష్ సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల కాలంలో పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఎంఈఓ సాంబశివరావు, ప్రిన్సిపాల్ ఎస్వీ కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు ఎస్.బొల్లయ్య,అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లిలో...

దాచేపల్లి: నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. పిడుగురాళ్ల జెడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, ప్రిన్సిపాల్ టి.జె.చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఎంఈఓ పినాకపాణి, డీసీ చైర్మన్ పగడాల భాస్కర్‌రావు, మాజీ చైర్మన్ నర్రా పుల్లయ్య, అభివృద్ధి కమిటీ చైర్మన్ టి.సత్యనారాయణ, మునగా నిమ్మయ్య, డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో...

పిడుగురాళ్ల: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈవీ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు హాజరయ్యారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, సయ్యద్ అమీర్‌అలీ, ఆత్మకూరి విశ్వనాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి..

మాచర్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమని, పేద విద్యార్థులకు ప్రయోజనకరమైన పథకమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్‌కేబీఆర్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా చదువుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ ఎంపీపీ మద్దిగపు వెంకట్రామిరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, ఎంఈఓ అల్లి సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ సింగొరెట్టి బాలయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరులో వేగంగా అభివృద్ధి చెందుతున్న చేనేత పరిశ్రమ

హస్తకళా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి



హస్తకళాకారులు చేసిన డిజైన్‌లను పరిశీలిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి

విజయపురిసౌత్: మాచర్ల మండలం కొత్తూరు గ్రామంలో హస్త కళా సేవా కేంద్రం, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సిహెచ్ సీడీఎస్ కార్యక్రమంలో భాగంగా ఆప్టికో వారి ఆధ్వర్యంలో జరుగుతున్న హస్తకళాకారుల డిజైన్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి శనివారం పరిశీలించారు. అపర్ణలక్ష్మి మాట్లాడుతూ కొత్తూరులో చేనేత పరిశ్రమతో పాటు హస్తకళల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందడం గర్వకారణమన్నారు. టై అండ్ డై హస్తకళారులు వృత్తిలో నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. హస్తకళాకారుల అభివృద్ధికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. హస్త కళా సేవా కేంద్రం విజయవాడ పీడీ సుధీర్ కుమార్, పున్నా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



విజయపురిసౌత్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాళ్లు సరోజిని, శామ్యూల్ జోబ్

విజయపురిసౌత్: స్థానిక ఆదరణ మానవసేవ సహాయ సమితి అధ్యక్షుడు పలుకూరి జోసెఫ్ బాబు ఆధ్వర్యంలో శనివారం విజయపురిసౌత్‌లో సుమారు 50 మంది నిరుపేదలకు హైదరాబాద్‌కు చెందిన టి.ప్రవీణ్ కుమార్ ఆర్థిక సహకారంతో దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఏపీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సరోజిని, పీటీజీ స్కూల్ ప్రిన్సిపాల్ పి.శామ్యూల్ జోబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరోజిని మాట్లాడుతూ నిరుపేదలకు తన వంతు గా సాయం చేస్తూ అనాథలను అక్కున చేర్చుకొని తనకు ఉన్నదానిలో కొంత సొమ్ముని వారికి అందజేస్తున్న జోసెఫ్ బాబుని అభినందించారు. ప్రిన్సిపాల్ శామ్యూల్ జోబ్ మాట్లాడుతూ ఆదరణ మానవ సేవా సహాయ సమితి సేవలు హర్షణీయమన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఆదరణ మానవ సేవా సమితి అధ్యక్షుడు పలుకురి జోసెఫ్ బాబు, పసువేముల సర్పంచ్ దేవదానం, సుబ్బారెడ్డి, బీర్నిడి కుమార్, కోటేశ్వరరావు, అన్నమ్మ, ఏలిజెబెత్, అరుణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

వరవకట్టలో కార్డన్ సెర్చ్

పత్రాలు లేని 33 వాహనాలు, ఆటో స్వాధీనం



నరసరావుపేటటౌన్: వరవకట్ట ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి వన్‌టౌన్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 33 ద్విచక్ర వాహనాలు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కార్డన్‌సెర్చ్‌లో భాగంగా తనిఖీలు చేపట్టారు. వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో టూటౌన్, రూరల్, ట్రాఫిక్ పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి అనుమానిత గృహాలు, ప్రదేశాలల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం. విజయ్‌చరణ్ శనివారం మాట్లాడుతూ ఇటీవల వరవకట్ట ప్రాంతానికి చెందిన కొంత మంది యువకులు అక్రమంగా గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డారన్నారు. అదే విధంగా చోరీ చేసిన ద్విచక్ర వాహనాలు కలిగి ఉన్నారన్నారు. దాడుల్లో 33 ద్విచక్ర వాహనాలను, ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. సంబంధిత వాహన యజమానులు పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలన్నారు. లేని పక్షంలో వాహనాలను కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. వరవకట్ట ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. అలాగే కొంతమంది చోరీ చేసిన వాహనాలు కలిగి ఉన్నట్లు తెలిసిందన్నారు. వీటన్నిటిపై విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వన్‌టౌన్ ఎస్‌ఐ అరుణ, టూటౌన్ సీఐ హైమారావు, ట్రాఫిక్ సీఐ లోకనాథం, సిబ్బంది పాల్గొన్నారు.

7న ముగ్గుల పోటీలు

మాచర్ల: తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ నెల 7వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 1.30గంటకు మండల పరిధిలోని అలుగురాజుపల్లి వద్దనున్న న్యూటన్స్ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో భారీస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. సంక్రాంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7500, తృతీయ బహుమతి రూ.5వేలు, కన్సొలేషన్ బహుమతులు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 9494470813, 9494470817, 9492142983 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో 176 అర్జీలు

మాచర్ల రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల పరిష్కారం కోసం గత నెల 6 నుంచి జనవరి 3వ తేదీవరకు మాచర్ల మండలంలోని గ్రామాలలో నిర్వహించిన సదస్సుల్లో ప్రజల నుంచి 176 అర్జీలు అందినట్లు తహసీల్దార్ బత్తుల వాణి తెలిపారు. వీటిలో మ్యూటేషన్, ఎల్‌ఈసీ కార్డులు, 22ఏ, పాసుపుస్తకాల పంపిణీ తదితర అంశాలపై దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిలో ఇప్పటికే 85 అర్జీలను పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు సమాధానం అందించామన్నారు. మిగిలిన వాటి పై ఆర్ఐ, వీఆర్‌ఓ, సర్వేయర్లు తగు రికార్డులను పరిశీలించి నిర్ణీత సమయంలో వారికి జవాబు ఇచ్చేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు.

కాలువ శుభ్రత పనులు పర్యవేక్షణ

మాచర్ల: గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు 15,16,17 వార్డులలో పర్యటించి కొమ్మళ్ల కాలువ క్లీనింగ్ పనులు పర్యవేక్షించారు. 17వ వార్డులో కాలువ పనులు, 15, 16 వార్డుల్లో జంగిల్ క్లియరెన్సు, కేసీపీ ప్రాంతంలో పెద్ద కాలువను శుభ్రం చేయించారు. పలువార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని మున్సిపల్ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు చేయించారు. ఆయా వార్డు కౌన్సిలర్లు గట్లా కోటిరెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్

పిడుగురాళ్లరూరల్: పట్టణంలోని స్కాలర్స్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో కన్నెగంటి భార్గవనాయుడు జ్ఞాపకార్థం క్రేజీబాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ శనివారం హోరాహోరిగా జరిగింది. ఉదయం రాయల్ కింగ్స్ సీసీ మొదట బ్యాటింగ్ చేసి 12 ఓవర్లల్లో 118 పరుగులు చేయగా వినర్ సీసీ 114 పరుగులు చేసి ఓటమి పాలైంది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో పల్నాడు టీం, సుకుమార్ లారా సీసీ టీంలు తలపడగా 12 ఓవర్లలో పల్నాడు సీసీ 95 పరుగులు చేయగా, సుకుమార్ లారా టీమ్ 12 ఓవర్లల్లో 82 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. మొదటి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రాయల్ కింగ్స్‌లోని పూర్ణకి, మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో పల్నాడు సీసీకి చెందిన మున్నాకి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌ని అందజేశారు.

బ్రెయిలీ సేవలు మరువలేనివి



కోటేశ్వరరావును సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, అధికారులు



పిడుగురాళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న భవిత పాఠశాల విద్యార్థులు

మాచర్ల: లూయా బ్రెయిలీ జయంతి సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ అంధులకు ఎంతో చేయూతనందించిన బ్రెయిలీ సేవలు మరువలేమన్నారు. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ధైర్యంగా ముందుకెళ్ళాలన్నారు. ఈ సందర్భంగా అంధుడైన బోయ కోటేశ్వరరావును శాలువాతో సత్కరించారు. పురపాలక సంఘ ఏఈ పి.గౌతమి, ఆర్ఐ వెంగయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ పి.రాజా, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదు..

పిడుగురాళ్ల: సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని, ఆత్మ విశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని ఐఈఆర్‌టీ రిసోర్స్‌పర్సన్ మారం అజిత్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న భవిత దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు శనివారం అంధుల అక్షర ప్రధాత అయిన లూయి బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఈఆర్‌టీ రిసోర్స్‌పర్సన్ మారం అజిత్‌కుమార్ మాట్లాడుతూ.. అంధుడైన లూయి బ్రెయిలీ అంధుల కోసం ప్రస్తుత కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుగుణంగా బ్రెయిలీ లిపిని కనుగొన్నారన్నారు. భారత దేశం ఆయన గౌరవార్థం రూ.2 నాణెలను, అమెరికా డాలర్లను విడుదల చేయటం అత్యంత గొప్ప విషయమన్నారు. అనంతరం విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రిసోర్స్ పర్సన్ హరికుమార్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అంధులకు దుప్పట్లు పంపిణీ

మాచర్ల: ప్రపంచ అంధుల దినోత్సవం అబ్దుల్ కలాం సేవా సమితి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ సీఐ పి.ప్రభాకర్‌రావులు పాల్గొని మాట్లాడారు. విశ్రాంత డిప్యూటీ డీఈఓ గాదె రామకృష్ణారావు, డాక్టర్ సైదులు, ఎస్ఐ సంధ్యారాణి, అబ్దుల్ కలాం సేవా సమితి సంస్థ అధ్యక్షులు పాషావలి, ఆవుల వెంకటేశ్వర్లు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 40 మంది అంధులకు దాతలైన కందేష్ కుటుంబ సభ్యులు రంగా శేషు, ఆవుల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరుల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసి, వారిని సత్కరించారు. డాక్టర్ ఎం.దశరథ్ చౌహాన్, దివ్యాంగ నాయకుడు అంజి శంకర్, సంగీత ఉపాధ్యాయుడు చిన లాలూసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు వీపీ సౌత్ విద్యార్థి ఎంపిక



కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న విద్యార్థి నాగార్జున

విజయపురిసౌత్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పీవీ నాగార్జున ఈ నెల 7,8వ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికయ్యాడు. గత నెల 31న మాచర్లలో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో నాగార్జున చేసిన ప్రాజెక్టు జిల్లాస్థాయికి ఎంపికై ంది. శనివారం నర్సరావుపేటలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో నాగార్జున ప్రథమ బహుమతి సాధించి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై న నాగార్జునను, గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు కోట్ల కోటేశ్వరావును పాఠశాల హెచ్‌ఎం ఉప్పులూరి లక్ష్మి, ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావు, పి.రమేష్‌బాబు, సిహెచ్ విజయలక్ష్మి, గ్రామస్తులు అభినందించారు.

హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయండి

మాచర్లలో 20 ఉచిత బస్సులు ఏర్పాటు

మాచర్ల: హిందూ ఆలయాల పరిరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీన నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆర్‌ఎస్‌ఎస్ పల్నాడు జిల్లాకు చెందిన ప్రముఖ్ పువ్వాడ శ్రీనివాసరావు, ఎం.రామ్మోహన్‌రావులు కోరారు. విజయవాడలోని గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలో జరిగే ఈ సభకు 5 లక్షల మంది విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ శంఖారావాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి హిందువు తరలిరావాలన్నారు. విజయవాడకు వెళ్లే వారి కోసం మాచర్ల పట్టణంలోని కోదండ రామాలయం వద్ద 20 బస్సులు ఉచితంగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిడుగురాళ్ల: ఈ నెల 5వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలని శనివారం పట్టణంలో హిందూ సంఘం నేతలు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జానపాడు రోడ్డు నుంచి వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం మీదుగా ర్యాలీ నిర్వహించారు. పలువురు ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో ఆటపాటలతో కూడిన విద్య

గురజాల రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనందించడం జరుగుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ వై.రత్నకుమారి పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు, చిన్నారులు, తల్లిదండ్రులు, బాలింతలు పాల్గొన్నారు.

నోబుల్ టీచర్స్ క్యాలెండరు ఆవిష్కరణ

శావల్యాపురం: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర క్యాలెండరును ఎంఈవో పుసులూరి లలితకుమారి అవిష్కరించారు. శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల్లో నూతన క్యాలెండరు అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించటంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కీలకపాత్ర పోషించుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయలక్ష్మి, ఎఎమ్‌సీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్‌కుమార్, కేవీఆర్ మోహన్‌చందు, ఉపాధ్యాయులు శ్రీకాంత్ నిర్మల,భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.